## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.19.12.2018.**

# సమాజ సేవకు అంకితమైన విజయవాడ పోలీసులకు "కృతజ్ఞ" అవార్డులను అందచేసిన ఆక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం

ది.19.12.2018న విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని గేట్‌వే హోటల్‌లో ఆక్ట్ ఫైబర్ నెట్ యాజమాన్యం కృతజ్ఞ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ముఖ్యఅతిధిగా విచ్చేశారు.

ఈ సంర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...ఇంటర్నెట్ రంగంలో పెరు గాంచిన ఆక్ట్ ఫైబర్ నెట్ సంస్థ దేశ వ్యాప్తంగా సామాజిక భాద్యతలో భాగంగా అనేక సేవ కార్యక్రమాలను చేస్తుందని ప్రశంసించారు పౌరసేవ, పోలీస్ శాఖలో క్రింది స్థాయి సిబ్బందికి అందించే సేవలు ఎంతో విలువైనవి అని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ అన్నారు. వీరి సేవలను గుర్తించి కుటుంబ సమ్మేతంగా సత్కరించే సాంప్రదాయంకు శ్రీకారం చుట్టిన ఆక్ట్‌ఫైబర్ నెట్ యాజమాన్యం విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 26 మంది పోలీస్ సిబ్బందికి కృతజ్ఞత అవార్డును అందచేయడం అభినందనీయం అన్నారు.

ఈ సందర్భంగా ఆక్ట్ యాజమాన్యం ప్రతినిధులు కలిల్ చుగ్, సునీల్ యజమాన్, సందీప్ గుప్తలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విద్య, వైద్య, పాఠశాల రంగాల్లో డిజటల్ అక్షరాస్యత కొరకు వందలాది పాఠశాలల్లో ఉచిత ఇంటర్నెట్ అందింస్తున్నట్లు. పోలీస్ శాఖలో దేశవ్యాప్తంగా ఈ-సర్వేలెన్స్ ప్రాజెక్టలను, వీడియో కాన్ఫరెన్స్, అనేక నగరాల్లో ఉచిత ఇంటర్నెట్ సౌకార్యంను అందిస్తున్నామన్నారు.

అనంతరం యాక్ట్ యాజమాన్యం పోలీస్ సంక్షేమ నిధికి రూ.2 లక్షల నగదు చెక్కును విరాళంగా పోలీస్ శాఖకు అందించడం జరిగింది. అవార్డులు పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తూనికలు మరియు కొలతల శాఖ ఐ.జి శ్రీ దామోదర్ ఐపిఎస్, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపిలు శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సి.ఎస్.డబ్ల్యూ. డిసిపి శ్రీమతి ఉదయ రాణి, సి.ఎస్.డబ్ల్యూ ఏడిసిపిలు శ్రీనివాస్, నార్త్‌జోన్ ఏసిపి శ్రావణీ, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ రమణమూర్తి మరియు ఆక్ట్ యాజమాన్యం ప్రతినిధులు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సందీప్ గుప్త, వైస్ ప్రెసిడెంట్లు శ్రీ కపిల్ చుగ్, శ్రీ సునీల్ యాజమాన్, ఆపరేషన్ హెడ్ బి.సుబ్బారావు, డిజిఎం శ్రీ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --